# సదానందుడు

ఆస్కార్ వైల్డ్

అనువాదం: శ్రీ అనిసెట్టి అప్పారావు

పట్టణానికి నాన్నా ఎంతో ఎత్తున పెద్ద స్తూపం మీద సదానందుడనే ఒక యువరాజు శిల్పం వుంది. ఆపాదమస్తకం ఆ రాజును మేలిమి బంగారు తొడిగారు. కళ్ళకు బదులు రెండు ఇంద్రనీలాలు, ఎర్రటి పెద్ద కెంపు ఒకటి ఆయన ఖడ్గం పిడిమీద ధగధగా మెరిసిపోతున్నది.

ఆయన ఎంతో గొప్పగా చూడబడ్డాడు కూడాను.

పురపాలక సంఘ సభ్యులలోని ఒకడు తనకే కళాభిరుచులు ఉన్నాయనే పేరు సంపాదించాలని అభిలాష పడుతున్నవాడు అన్నాడు: "వాతగాలి కోడిలా ఎంతో రమణీయంగా వున్నారు." "అయితే పెద్ద ప్రయోజనం ఏమీ లేదనుకోండి!" అని కూడా అన్నాడు. లేకపోతే ప్రజలు తనకు కార్యనిర్వాహకశక్తి లేదనుకుంటారేమోనని భయం. నిజానికి అతడు అలాంటివాడేమీ కాదనుకోండి!

"ఆ సదానందునిలాగా ఎందుకు ఉండలేవు?" చందమామను తెచ్చిపెట్టమని మారాం పట్టిన తన చిట్టికొడుకును ఒక మహాతల్లి మందలించింది.

"ఆ మహారాజు చూడు. అదీ ఇదీ కావాలని కలలోనైనా ఏడవడు."

"ప్రపంచంలో సుఖంగా వున్నవ్యక్తి ఎవడో ఒకడైనా ఉన్నాడంటే నాకు అదే పదివేలు!"

ఆ విచిత్రమైన విగ్రహాన్ని తేరిపార చూస్తూ జీవితంలో నిరాశ చెందిన మనిషి ఒకడు గొణిగాడు.

"దేవతలా ఎంత చక్కగా వున్నాడు."

ధర్మ పాఠశాల యాజమాన్యం క్రింద వున్న పిల్లలు ఎర్రగా మెరిసిపోయే దుస్తుల్లో అప్పుడే చర్చి బైటికివస్తూ శ్లాఘించారు.

"మీకు ఎలా తెలుసు?" లెక్కలమాస్టారు అన్నాడు.

"మీరు ఎన్నడూ ఒకర్నీ చూళ్ళేదు"

"ఓ, మా కలల్లో అవుపిస్తారు." అన్నారు పిల్లలు.

లెక్కల మాస్టారు ముఖం కందించుకొన్నాడు. చాలా తీవ్రంగా చూశాడు. పసిపిల్లలు కలలు గనడాన్ని ఆయన అంగీకరించడు.

★

ఒక రాత్రి ఆ పట్టణంమీదుగా ఒక చిన్ని పిచ్చుక ఎగిరి వచ్చింది. దాని స్నేహితులు ఆరువారాల క్రిందట ఈజిప్టు దేశానికి తరలి పోయారు. కాని అది అలాగే వెనకపడి పోయింది. చక్కటి చుక్కయిన మగజాతి ఆడపిచ్చుకతో ప్రేమ సాగిస్తూ దాన్ని వసంతకాలం ఆరంభంలో కలుసుకోవడం జరిగింది. అప్పుడు సముద్రంమీదుగా ఒక పచ్చటి రెక్కల పురుగు వెంటపడి వస్తున్నది. అప్పుడు కోమలమైన దాని నడుంచూసి ఇట్టే ఆకర్షించబడి చటుక్కున ఆగి దానితో మాటల్లోకి దిగిపోయింది.

"నిన్ను నేను ప్రేమించవచ్చా?" ఆ మగపిచ్చుక తన మనసులోని మాటను దాపరికం లేకుండా సూటిగా అడిగి వేసింది. అప్పుడది అంగీకార సూచకంగా తల వాల్చింది. మగపిచ్చుక దానిచుట్టూ గిరుక్కున తిరిగి తన రెక్కలతో నీళ్ళను తాకుతూ వెండిలాంటి నీటి గిరులు గీస్తూ, చాకచక్యంగా తన ప్రణయాన్ని తెలిపింది— అలాగ వేసవి అంతా గడిచిపోయింది.

"ఒట్టి వెలి సంబంధం" తతిమ్మా పిచ్చుకలు కూతలు కూశాయి. "దాని దగ్గర డబ్బు లేదు మరి బోలెడుమంది చుట్టాలు" నిజానికి ఆ నది పూర్తిగా ఆ జాతి పిచ్చుకలతో నిండివుంది. ఇంక వేసవి వెళ్ళిపోగానే అవి కూడా ఎగిరిపోయాయి.

అవన్నీ వెళ్ళిపోవడంతో దానికంతా దిక్కుదిక్కు మనిపించింది. ఇంక తన ప్రేయసి అంటే విసుగుపుట్టడం మొదలైంది.

"దానికి సరసమే తెలియదు. అన్నీ వేషాలు. కాకపోతే ఎప్పుడూ ఆ గాలితో సరాగాటలు అన్నీ ఏమిటి!" నిజంగానే గాలి వీచినప్పుడల్లా లేనిపోని వినయాలు అభినయాలు ప్రదర్శించడం మొదలు పెట్టింది.

"దానికి ఎప్పుడూ ఒకటే ఇంటిపిచ్చి. మరి నాకో ప్రయాణాలు అంటే సరదా. నా భార్య కూడా నాలాగే దేశాటనాన్ని ప్రేమించవలెనన్నా." అది చెప్పుకుపోతూ వుంది.

"నువ్వు నాతోపాటు వస్తావా?" ఆఖరికి భార్యను అడిగింది. కాని అది తల అడ్డంగా ఊపేసింది. దానికి ఇంటి ధ్యాస అంతగా పట్టుకుంది.

"నీ కూనిరాగాలు నా దగ్గర పనికిరావు" పెద్దగా అరిచింది మగపిచ్చుక. "నేను పిరమిడ్స్‌కు వెళ్ళిపోతున్నా. శలవ్!" అలాగని ఎగిరిపోయిందది.

★

ఆ రోజంతా ప్రయాణం సాగించి, రాత్రివేళకు ఆ పట్టణాన్ని చేరుకుంది. "ఎక్కడ మకాం పెట్టాలి నేను?" తనను తాను అడిగింది. "ఈ పట్టణం అన్నీ అమర్చిపెట్టిందనుకుంటా." అప్పుడది ఆ ఎత్తయిన స్తూపం మీద వున్న ఆ ఎత్తుపాటి విగ్రహాన్ని


**SEX MARRIAGE & HEALTH**

*Yogic Asanas For Health & Vigour*, by Dr. V. G. Rele (44 illus.) Rs. 3-12.

*A Guide for the Tuberculous Patient*, by Dr. Erwin & Dr. Sweany. Rs. 3-12.

*Scientific Curiosities of Sex Life* by Dr. R. J. Mehta. Rs. 5-8.

*Scientific Curiosities of Love-Life & Marriage*, by Dr. Mehta. Rs. 5-8.


*Ideal Sex Life*, by Dr. A. P. Pillay (Illustrated). Rs 5.

*The Shadow on the Path*, (A Book on venereal Diseases), by Dr. G. Bankoff Rs 9-4.

*TARAPOREVALA'S*

*"Treasure House of Books."*

210, Dr. D. Naoroji Road, Bombay-1.



"ఏమిటీ చోద్యం!" పిచ్చుక గట్టిగా అరిచింది

చూసింది. "థేంక్స్. నేను ఇక్కడ వుండి పోతాను. ఈ చోటు చాలా బాగుంది. చక్కటి గాలి వస్తుంది." నిత్యానందుడైన ఆ రాకుమారుని పాదాల మధ్య తను ఇల్లు చేసుకుంది.

"నాకు బంగారంలాంటి పడకగది వుంది." చుట్టూ కలియచూసి ఆ పిచ్చుక తనకు తాను చెప్పుకుంది. ఇంక నిద్రపోవడానికి ఉపక్రమించింది. ఐతే అది తన రెక్కక్రింద తల దూర్చబోయేప్పుడు పెద్ద నీటి బిందువు ఒకటి టప్పుమని దాని తలమీద పడింది.

"ఏమిటీ చోద్యం!" అని పెద్దగా అరిచింది.

"ఆకాశంలో ఒక్క మేఘమైనా లేదు. నక్షత్రాలు ఎంచక్కా తళతళలాడుతున్నాయి. ఐనా ఇదేం వర్షం అబ్బా. ఈ ఉత్తర యూరపులోని వాతావరణం నిజంగా నే భయానకంగా వుంది." దానికి వాన అంటే చెడ్డ యిష్టం సుమా! ఐనా దాన్నదంతా ఒట్టి స్వార్థం లే!

మళ్ళీ మరో నీటిచుక్క పడింది.

"వానను ఆపలేనప్పుడు ఈ విగ్రహం వుండి ఏమి లాభం?" అది తలపోసింది. "నేనొక మంచి లాంతరు స్తంభాన్ని చూసుకోవాలి." ఇంక అది ఎగిరిపోవడానికి నిశ్చయించుకుంది. కాని అది రెక్కలు విప్పేప్పటికి మూడో పర్యాయం మరో నీటి బిందువు రాలింది. అది కళ్ళు పైకెత్తి చూసింది. అయితే ఏమి చూసిందని?

ఆ నిత్యానందుడైన రాకుమారుని కళ్ళల్లో నీరు నిండింది. అతని బంగారు చెంపల మీదుగా ఏకధారగా కన్నీరు ప్రవహిస్తున్నది. అతని ముఖం ఆ చంద్రకాంతిలో కన్నుల పండువుగా వుంది. ఆ పిచ్చుక జాలితో "ఎవరు నువ్వు?" అని అడిగింది.

"నేను సదానందుడనే రాకుమారుణ్ణి."

"ఐతే నువ్వెందుకు ఏడుస్తున్నట్లు? నువ్వు నన్ను నిలువునా తడిపేశావు." అడిగింది పిచ్చుక.

"నేను బతికి వున్నప్పుడు. నాలో హృదయం అనేది వున్నప్పుడు" ఆ విగ్రహం మాట్లాడుతున్నది. "నాకు ఈ కన్నీరు అంటే ఏమిటో తెలియదు. ఎక్కడైతే దుఃఖం అనేది ప్రవేశించడానికి వీల్లేదో అట్లాంటి "సాన్స్ సౌసీ" అనే రాజభవనంలో నివసించేవాణ్ణి. నేను పగలల్లా సహచరులతో తోటలో ఆడుతూ వుండేవాణ్ణి. ఇంక రాత్రిపూట ఒక పెద్ద భవనంలో నాట్యం చేసేవాణ్ణి. ఆ తోట చుట్టూ ఆకాశాన్నంటే గోడ ఒకటి ఉండేది. అయితే దానికి ఇంక ఏమైతే వుందో అడగాల్సిన అగత్యమే లేకపోయింది నాకు. అప్పుడు నా జీవితంలో ప్రతిదీ అంత మనోహరంగా వుండేది.

"రాజభవనంలో నన్ను 'సదానందుడ'ని పిలిచేవాళ్ళు. ఆనందమనేదే సుఖమయమైన జీవితం అయినట్లయితే నేను నిజంగా సుఖపడ్డాను. అలా బ్రతికాను. అలా చనిపోయాను. ఇప్పుడు నేను చనిపోయినా వాళ్ళు నన్ను ఇంత పెద్ద అందలం ఎక్కించారు. ఇంక నేను నా పట్టణంయొక్క దుర్దశనూ దురవస్థనూ చూస్తున్నాను. నాది సీసపుగుండె అయినప్పటికీ ఇంక నేను ఏడ్వక చెయ్యగలిగిందేమీ లేదు."

"ఏమిటి! అతనంతా బంగారు ముద్ద కాదూ?" పిచ్చుక తనలో అనుకుంది. తన వ్యక్తిగత భావాలను బైటికి అనేందుకు దానికి నమ్రత అనేది అడ్డు వచ్చింది.

"దూరాన" ఆ విగ్రహం తియ్యటి గొంతుకతో అంది.

"చాలా దూరాన ఒక చిన్న వీధిలో ఒక పేదకొంప వుంది. కిటికీల్లో ఒకటి తెంచే

వుంది. అందులోంచి ఒక బల్లమీందరి కూర్చున్న ఒక స్త్రీ అవుపిస్తున్నది. ఆమె ముఖం పచ్చబడి పాలిపోయింది. ఆవిడ ఎర్రటి చేతులు సూదిమచ్చలతో కదుములు కట్టాయి. ఆవిడ చేసేది కుట్టుపని. రాబోయే రాజదర్బారులో జరిగే విందులో రాణీగారి కుమార్తెలైన చెలికత్తెలు ధరించే సిల్కు గౌను మీద ఆవిడ తీగపూలు అల్లుతున్నది. గదిలో ఒక మూలగా మంచంమీద ఆవిడ చిన్నికొడుకు జ్వరం మైకంలో పడివున్నాడు. నాకు నారింజకాయలు కావాలంటున్నాడు. నాగులోని నీళ్లు తప్ప అతనికి ఇచ్చేందుకు ఏమీ లేదు. అందుకే వాడు ఏడుస్తున్నది.

"పిచ్చుకా, ఓ చిట్టి పిచ్చుకా" ఆ రాకుమారుడు అడిగాడు దాన్ని, "నా కాళ్లు ఈ స్తంభానికి బంధించబడ్డాయి. నేను కదలేను. నా ఖడ్గం పిడిమీది ఈ కెంపును ఆమెకు ఇచ్చిరావా?"

పిచ్చుక అంది: "ఈజిప్టు దేశంలో నా కోసం ఎదురు చూస్తుంటారు. నా స్నేహితులు నైలునది మీదుగా ఎగురుతూ వుంటారు. పద్మాలతో ముచ్చటలాడుతూ వుంటారు. ఇహ వాళ్లు రాజాధిరాజు సమాధి మీద నిద్రపోతూ వుంటారు."

"పిచ్చుకా, ఓ చిట్టి పిచ్చుకా" రాకుమారుడు అన్నాడు.

"నువ్వు నా కోసం ఈ ఒక్క రాత్రికి ఆగి నాకు దూతిగా పని చేయకూడదా? ఆ కుర్రవాడు దాహం దాహం అని అల్లాడుతున్నాడు. ఆ తల్లి ఎంతో విచారంతో కుమిలిపోతున్నది."

"నాకు కుర్రాళ్లంటే అంతగా ఇష్టం ఉండదనుకో. పోయిన వేసవిలో నేను నదిప్రాంతంలో ఉన్నా. అప్పుడు ఇద్దరు కుర్రాళ్లు అదే పనిగా నా మీద రాళ్లు విసిరేవాళ్లు. ఐతే నా వేగముతో నన్ను దెబ్బ కొట్టలేదనుకో. మా జాతి పిచ్చుకలున్నాయే అవి అలాంటి వాటిని ఇక్కడ తప్పించుకోగలవు. కొన్నాళ్లనుంచీ పెద్ద పేరు మోసిన కుటుంబం తో మాది. ఐనప్పటికీ అలాంటి పని చేయడం నిజానికి నిషిద్ధమే."

విచారంతో నిండిన ఆ రాకుమారుడు దీనంగా చూస్తున్నప్పుడు పిచ్చుకకు కూడా కాస్త మనసు చివుక్కుమనిపించింది.

"ఇక్కడ చలి ఎక్కువగా వుంది. ఐనా సరే, నీ కోసం నేను ఈ ఒక్క రాత్రి ఆగి నీకు దూతిగా వుంటాను" పిచ్చుక ఒప్పుకుంది.

ఆ రాకుమారుడు పిచ్చుకకు తన ధన్యవాదాలు అర్పించాడు. అలాగే ఆ పిచ్చుక రాకుమారుని ఖడ్గంమీద మెరుస్తున్న ఆ పెద్ద కెంపును ముక్కుకు కరుచుకుని ఆ పట్టణం



# తమిళ మహాకవి శ్రీ సుబ్రహ్మణ్య భారతి

(జననం 1882 — మరణం 11-9 1921)

ఓ సముతా గణభేరీ
    ఒక్కొక్కమ్మడి నినదింపుము
ఒక్కటి మనమంతాయని
    ఒక్కటి ఒక జాతి ఒక టని;
ఓహోహో జయదుందుభి
    ఒక్కొక్కమ్మడి ఝంకరింపుము
ఒకొక్కరికి రోజులున్నది
    తుక్కు పచ్చి అబద్ధమని.

ఓహో ఓహో ప్రేమధనిక్క
    ఒక్కొక్కమ్మడి గానమొనర్చుము
ఒక కమిటి సకల ప్రజ
    ఒకే బంతి తీరాలని.

— భారతి.

ఇళ్ళ కప్పుల మీదుగా ఎగిరిపోయింది. చర్చి శిఖరాలమీద చెక్కబడ్డ పాలరాతి దేవకన్యల్ని దాటిపోయిందది. రాజభవనం మీదుగా ఎగురుతూ అక్కడ జరుగుతున్న నాట్యగాన ధ్వనులు విన్నది. ఒక సుందరి తన ప్రియునితో ఆ రాజభవనం ప్రాంగణంలోకి వచ్చింది.

"ఎంత అందంగా వున్నాయి తారకలు!" అతను ఆమెతో అంటున్నాడు. "ప్రేమ లోని శక్తి ఎంత విచిత్రమైనది!"

"దర్బారు ఉత్సవం నాటికి నా దుస్తులు తయారవుతా యనుకుంటా" ఆమె జవాబుగా అంది.

"వాటిమీద తీగ పూలు కుట్టమని చెప్పాను. కాని ఈ అలిసి పనివాళ్ళున్నారే వాళ్ళు ఒట్టి సోమరిపోతులు."

ఆ పిచ్చుక నదిని దాటుతూ ఓడల స్తంభాలకు వేలాడుతున్న లాంతర్లను చూసింది. చిట్టచివరికి అది ఆ పూరింటిలోకి వెళ్ళి అంతా కలియజూసింది. ఆ కుర్రాడు జ్వరం బాధతో మంచంమీద అటూ ఇటూ పొర్లుతున్నాడు. వాని తల్లికి నిద్ర పట్టేసింది. ఆవిడ అంతగా డస్సిపోయింది. లోనికి ఒక్క గంతు వేసింది పిచ్చుక. బల్లమీద ఆ కుట్టుపని చేసే మనిషి తన రాతి ఉంగరం ఉంచిన చోటనే ఆ పెద్ద కెంపును పెట్టేసింది. ఆ కుర్రాని నుదురుమీద తన రెక్కలతో గాలి వీస్తూండి వాడి పక్కచుట్టూ తిరిగింది.

"ఎంత హాయిగా వుంది" ఆ కుర్రాడు అనుకున్నాడు.

"నా కింక జ్వరం నయమవుతుంది." ఇంక వాడికి చక్కగా నిద్ర పట్టేసింది.

ఆ పిచ్చుక రాకుమారుని దగ్గరకి వెళ్ళి తను ఏమేమి చేసిందీ చెప్పింది.

"బైట ఎంతో చలిగా వున్నా నాకు [illegible] హుషారుగా వుందిప్పుడు. వింతగా వుంది!" సదానందుడన్నాడు!

"నువ్వు ఒక మంచి కార్యం చెయ్యడమే దానికి కారణం."

ఆ పిచ్చుక ఆలోచనలో పడింది. హఠాత్తుగా దానికి నిద్ర పట్టేసింది. ఆలోచించడం అనేది వస్తే దానికి ఎప్పుడూ ఇట్టే నిద్ర పట్టేస్తుంది.

★

తెల్లవారగానే అది నదికి వెళ్ళి శుభ్రంగా స్నానం చేసింది.

"నేటిరాత్రి ఈజిప్ట్ వెళ్తున్నాను" తనకు తాను చెప్పుకుంది. ఇంక దాని సంతోషం పట్టడానికి వీల్లేకుండా వుంది. ఆ ఊళ్ళో అది చూసి తీరాల్సిన విశేషాలన్నీ చూసేసింది. ఒక చర్చి శిఖరంమీద చాలాసేపు అలాగే కూర్చుండిపోయింది. తను వెళ్ళినచోటల్లా తలిమ్యాల పిచ్చుకలు కోలాహలంగా ఒకదానితో ఒకటి గుసగుసలాడుకున్నాయి. "ఎవరో పరాయివాడమ్మా" అని. అలాగ తనలో తనే మురిసి ముత్యంలా ఐపోయింది.

చంద్రోదయం కాగానే అది తిరిగి రాకుమారుడి దగ్గరికి ఎగిరిపోయింది.... "ఈజిప్ట్‌లో నీకు నేను చెయ్యగల కార్యం ఏమైనా ఉందా ?" అది పెద్దగా అడిగింది. "నేను ఇప్పుడే బయల్దేర బోతున్నాను."

రాకుమారుడు అడిగాడు: "పిచ్చుకా, ఓ చిట్టిపిచ్చుకా, ఇంకొక్క రాత్రి ఆగరాదా నువ్వు ?"

"ఈజిప్ట్‌లో నాకోసం ఎదురు చూస్తుంటారు." పిచ్చుక అంది.

"ఇవాళ నా సావాసగాళ్లు పైనుండే మీది రెండో జలపాతం చేరుతారు. మిట్ట మధ్యాహ్నం వేళ మనుష్యుట్టి సింహాలు ఆహారం తీర్చుకోడానికి నది ఒడ్డుకు వస్తాయి. వాటికి గరుడపచ్చలవంటి రత్నాలవంటి కళ్ళుంటాయి. వాటి గర్జన జలపాతం హోరుకంటె గొప్పగా వుంటుంది."

"పిచ్చుకా, ఓ నా చిట్టిపిచ్చుకా," రాకుమారుడు చెబుతున్నాడు.

"పట్టణంలో ఎక్కడో మారుమూల ఒక ఇరుకైన గదిలో ఒక యువకుణ్ణి చూస్తున్నా నిప్పుడు. నిండుగా కాగితాలు కప్పబడిన ఒక బల్లమీదికి అతడు ఒరిగిపోయి వున్నాడు. అతడి ప్రక్కనే గాజాలో వడలిపోయిన పూలగుత్తి వుంది. అతడి తల చిందరవందరగా చిక్కుపడి వుంది. అతని పెదవులు దానిమ్మ పండుముక్కల్లే ఎర్రగా వున్నాయి. అతనివి విశాలమైన స్వాప్నికుని నేత్రాలు. అతడు ఒక నాటక సమాజంవాళ్ళకోసం ఒక నాటకాన్ని పూర్తి చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. అతనికి ఇంకే కొద్ది మాత్రం వ్రాయాలన్నా చలి బాగా తీవ్రంగా వుంది. కుంపటిలో నిప్పులేదు. ఇంక ఆకలి బాధను తట్టుకోలేక శోషపోయాడు."

జాలిగుండెగల పిచ్చుక అంది: "నేను నీతో ఇంకొక్క రాత్రి గడుపుతాను." "నేను అతనికి మరో కెంపు తీసుకుపోనా ?" అలా ప్రశ్నించిన పిచ్చుకతో రాకుమారుడు అన్నాడు:

"ఏం చేస్తాం, నా దగ్గర కెంపు లేనేలేదు."

"ఇంక నా దగ్గర ఉందంతా ఒక్క కన్నులుకే. వాటిని అపూర్వమైన నీలాలతో చేశారు. అవి భారతదేశం నుండి ఒక వెయ్యేళ్ళ క్రిందట తేబడ్డాయి. ఒకదాన్ని పెరికి తీసి అతడికి ఇచ్చిరా. అతడు దాన్ని నగల సరాబుకు అమ్మి, కుంపటి వెలిగించి, తన నాటకాన్ని పూర్తి కావిస్తాడు."


"ప్రియమైన రాకుమారా, నే నా పని చేయలేను." అది కంట తడి పెట్టింది.

"పిచ్చుకా, నా ప్రియమైన పిచ్చుకా," రాకుమారుడు అన్నాడు.

"నేను ఆజ్ఞాపించినట్లు చెయ్యి."

అలాగ ఆ పిచ్చుక ఆ సదానందుడైన రాకుమారుని కన్ను ఒకటి లాగివేసి, ఆ

(మిగతా 61 వ పేజీలో)

విటల్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు-1

# ★ సదానందుడు ★

(8 వ పేజీ తరువాయి)

విద్యార్థి వున్న చోటునుంచి గాయం పోగాన ఎగిరి పోయింది. ఆ ఇంటికి పక్కకి పిల్లి దర్వాజల్ల ఆ ఇంట్లో దూరడం దానికి చాలా తేలిక. ఆ కిటికీ సందులో అది అతని గది ప్రవేశించింది. ఆ యువకుడు తన ముఖాన్ని చేతుల్లో కప్పుకొని వుండటంవల్ల ఆ పిచ్చుక రెక్కల చప్పుడు విన్పించలేదు అతడికి. అతను తలెత్తి చూసేప్పటికి ఆ వడలిపోయిన పూలను తిరిగి మెరిసిపోతున్న ఆ నీలం ఆకర్షించింది.

"ఇది ఎవరో నా అభిమాని పంపి వుంటారు. నేను అభినందించబడటం మొదలై నట్టుంది. ఇంక నేను నా నాటకం నిర్విఘ్నంగా పూర్తి చేయవచ్చు." అనుకొని అతడు చాలా సంతోషంగా అనుభవించాడు.

★

మర్నాడు ఆ పిచ్చుక ఓడరేవుకు ఎగిరి పోయింది. అది ఒక పెద్ద ఓడ స్తంభంమీద కూర్చుని—నావికులు గట్టిగా అరుచుకుని పెట్టెలు లాగుతూవుంటే అది చూస్తూ వుంది.

"నేను ఈజిప్టు వెళ్తున్నా!" పెద్దగా అరిచింది పిచ్చుక. ఎవరూ పట్టించుకో లేదు. ఇంక చంద్రుడు ప్రకాశించేప్పటికి అది తిరిగి సదానందుడైన రాకుమారుణ్ణి చేరుకుంది. అది అన్నది! "మీ దగ్గర సెలవు పుచ్చుకో డానికి వచ్చా."

"పిచ్చుకా, చిన్నారి పిచ్చుకా, మరొక్క రాత్రి ఆగరాదా నా వద్ద?" రాకుమారుడు అడిగాడు.

"ఓ ప్రియమైన రాజా" పిచ్చుక అంది.

"శీతాకాలం దాపురించింది. మంచు ప్రళయంగా పడసే సమయం దగ్గరపడింది. నేను నిన్ను విడిచి పోతున్నా. నిన్ను ఎన్నటికీ మరువను. వచ్చే వసంతఋతువుకు నువ్వు ఇచ్చేసిన రాళ్ళకు బదులు సొగసైనవి తెచ్చిపెడ తాను. ఎర్రగులాబికంటే కూడా ఎర్రనైన కెంపు తెస్తా. నీలసముద్రంలాంటి నీలం తెస్తా."

రాజు చెప్పసాగాడు: "ఆ మూలనున్న చివర గొందిలో ఒక అమ్మాయి నిల్చునివుందిప్పుడు. ఆ పిల్ల అగ్గిపుల్లలన్నీ మురికి కాల్వలో పారిపోయినాయి. ఇంక అవి పనికిరావు. ఆ అమ్మాయి గనక డబ్బు ఇంటికి తీసుకు వెళ్ళకపోతే వాళ్ళనాన్న కొడతాడు. అందుకనే ఆ పిల్ల ఏడుస్తున్నది. ఆ అమ్మాయికి చెప్పులు గాని మేజోళ్ళు గాని లేవు. ఒట్టి తలనే వుంది. నా రెండో కన్నుగూడా తీసేసి ఆ పిల్లకు ఇచ్చెయ్యి. అలాగైతే వాళ్ళనాన్న ఆ అమ్మాయిని కొట్టకుండా వుంటాడు."

"నేను నీతో మరొక్క రాత్రి వుంటాను" పిచ్చుక అంది.

"కాని నీ రెండో కన్ను తీసి వేయడం నా తరం కాదు. నువ్వు పూర్తిగా అంధుడివై పోతావు."

"పిచ్చుకా, నా చిన్నారి పిచ్చుకా" రాజు అన్నాడు.

"నేను ఆజ్ఞాపించినట్లు చెయ్యి."

కనుక అది రాకుమారుని రెండో కన్ను కూడా తీసివేసింది. ఒక్క గంతులో కిందికి పోయి, అది ఆ చిట్టి బాలను దాటుకుపోతూ ఆ నీలాన్ని ఆ బాలచేతిలో జారవిడిచింది.

"అబ్బ, ఎంత చక్కటి నీలం!" ఆ చిట్టితల్లి ఆశ్చర్యపడింది. చిరునవ్వులతో ఇంటికి పరుగెత్తింది.

★

ఇక ఆ పిచ్చుక రాకుమారుని దగ్గరికి తిరిగి వచ్చేసి, అంది:

"నువ్వో అంధుడివి. ఇక నేను ఎల్లకాలం నీతోనే ఉండిపోతాను." జాలిగా ఉన్న రాకుమారుడు అన్నాడు:

"కాదులే పిచ్చుకా, నువ్వు తప్పకుండా ఈజిప్టు వెళ్ళిపో."

"నేను ఎల్లకాలం నీతోనే వుంటాను" పిచ్చుక. అలాగని అతని పాదాలముందు విశ్రమించింది.

మర్నాడల్లా అది ఆ రాకుమారుని భుజం మీద కూర్చుని అతనికి వింతైన దేశాల్లో తను చూసిన చిత్రమైన కథలు చెప్పింది. అది నైలు నదీ తీరాల్లో ఎన్నో బారులు తీరి ముక్కులతో చిరుచేపల్ని తినిపించుకుని నిల్చునివుండే ఎర్ర కొంగల్ని గురించి చెప్పింది. ఒక ఆడమనిషి కన్యకు మల్లే తలా సింహాకృతికి మల్లే వుండే శరీరమూ గల ఒక రాక్షసిని గురించి, దాని వయస్సు ప్రపంచానికి వున్నంత అనీ ఎడారుల్లో నివసిస్తుందని చెప్పింది. పచ్చకర్పూరం దిండ్లు చేతుల్లో ధరించి మెల్లమెల్లగా ఒంటెల వెంబడి నడిచిపోయే వర్తకుల సంగతీ, అంటిచెట్లలో వుండుకుని కయసంచే అన

> ## కారణం
>
> "ఇవాళ పొద్దు మెతుకులేనా భోజనానికి!" అన్నాడు భర్త.
>
> "అవునండీ! కూర వండు తోంటే నూనె పొంగి అంటు కుంది. అది ఆర్పడానికి పులుసు పొయ్యిలో పొయ్యవలసి వచ్చింది" అంది భార్య.

పచ్చని సర్పం సంగతీ తామరాకుల ఇరువైపుల పిల్లల సంగతీ, ఆ సరోవరంలో నివసించే పెద్ద పెద్ద ఆకాశమీద ప్రయాణం సాగించే పూజారుల సంగతీ మన్యాల్లో నిరంతరం వాళ్ళకు అడ్డు వచ్చే నీలాకాశ చిలుకలందూ, చాటివాళ్ల కలిగే ముప్పు, యుద్ధం—దానికి ప్రతిని చెలువు నును.

"ప్రియమైన ఓ పిచ్చుకా" రాజు జవాబుగా అన్నాడు.

"నువ్వు నాకు ఎన్నో అద్భుతమైన విషయాలు చెబుతున్నావు. అయితే మానవుని కష్టాలే అన్నిటినీ మించిన అద్భుతాల్ని గొలుపుతాయి. మానవుని దుఃఖంకంటే దురూహ్యమైన ప్రపంచ రహస్యం మరొకటి లేదు. ఈ నా పట్టణం మీదుగా ఎగిరిపోయి పరికించు. నువ్వు అక్కడ ఏమైతే చూస్తావో అవన్నీ నాకు వచ్చి చెప్పు."

★

ఆ పిచ్చుక ఆ మహానగరంమీదుగా ఎగిరి వెళ్ళింది, అడుక్కుతినేవాళ్ళు గేట్లదగ్గర కూర్చుంటే, ఐశ్వర్యవంతులు తమ భవనాల్లో


## హిందీ నేర్చుకోండి!

హిందీ చదవను, వ్రాయను, మాట్లాడను, ఉపాధ్యాయుడు లేకుండా "Self Hindi Teacher"తో మూడుమాసములలో నేర్చుకొనండి. వెల రు. 4/- పోస్టేజి 0-12-0.

TAILORING CUTTING

కుట్టుపని కటింగు: బొమ్మలతో కలదు. ఆధునిక వ. కుట్టు పనులు చేసుకోడానికి స్త్రీలకు ఉపయుక్తమైనది. ఖరీదు రు 4/- పోస్టేజి 12 అ. లు; ఆర్డర్లు ఇంగ్లీషులో పంపాలి. Deen Brothers; Aligarh-11.

ఖుషీ చేస్తున్నారు. తర్వాత అది చీకటి గల్లీల్లోనుంచీ పోయింది. అక్కడ పాలి పోయిన ముఖాలతో నల్లటివీధులవంక తదేక దృష్టితో చూస్తున్న పేదవాళ్ళ బిడ్డల్ని పరికించింది. ఒక బ్రిడ్జీ కింద ఇద్దరు పిల్లలు ఒకరి నొకరు కరుచుకుని పడుకున్నారు. వెచ్చదనం కల్పించుకోవడం అది—

ఆ పిచ్చుక రాకుమారుడి దగ్గరకి ఎగిరి పోయి తను చూసిందంతా చెప్పింది.

అప్పుడు సదానందుడన్నాడు: "నేను మేలిమి బంగారుతో కప్పబడి వున్నాను. నువ్వు ఒక్కొక్క పొర ఒలిచేసి ఆ పేద వాళ్ళకు ఇచ్చేయి. ప్రాణులు అనుకొంటాయి బంగారువాళ్ళను సుఖపెట్టగలదని."

ఆ మహారాజు పూర్తిగా వెలవెలంగా అవుపించేంతవరకు ఆ పిచ్చుక ఒక్కొక్క బంగారు పొరా లాగివేసింది. ఒక్కొక్క బంగారు పొరనూ అది పేదసాదలకు పంచి యిచ్చింది. ఆ పసివాళ్ళ ముఖాలు గోజా పువ్వుల్లా వికసించాయి. వీధుల్లో వాళ్ళు ఎగిరి గంతులు వేశారు. "ఇంక మాకు తిండికి కొదవే లేదు!" పెద్దగా అరిచారు.

దట్టంగా మంచు కమ్మివేసింది. వీధులు వెండితో చెయ్యబడినట్లు అవుపించాయి. ధగధగా మెరిసిపోయాయి. ఇంటి చూరుల నుంచీ పొడుగాటి మంచు తునకలు కత్తులను మల్లే వ్రేళ్లాడాయి. ప్రతివాడూ ఉన్ని దుస్తుల్లో వెళతాడు. ఆ చిన్నపిల్లలేమో రక్త సింధూరంలాంటి టోపీలు ధరించి ఆ మంచు మీద జారుతూ ఆడుతారు.

★

ఆ చిన్నారి పిచ్చుకను శీతలాలు కమ్ముకు వచ్చాయి. అది ఆ రాకుమారుని వదల్లేక పోయింది. అంతగా ప్రేమించింది అతణ్ణి. రొట్టెలవాడు కాస్త ఏ మరుపాటుగా వున్నప్పుడు అది కొన్ని రొట్టె తుంపులు కాజేసింది. తను రెక్కలు ఆడించడం ద్వారా అది తన ఒళ్ళు చల్లబడకుండా వుండేందుకు విశ్వప్రయత్నం చేసింది.

చిట్టచివరికి దానికి తెలిసిపోయింది. తనకు చావు దగ్గిరకి వచ్చినట్లు. మరోమారు ఆ రాకుమారుని భుజాలమీదకు ఎగిరిపోగలిగే శక్తి మటుకే దానిలో వుంది.

"కడసారిగా సెలవు ఇప్పించండి మహారాజా!" అది తిన్నగా అంది.

"నన్నోసారి మీ చేతిని ముద్దు పెట్టుకోనివ్వండి."

"నా చిన్నారి పిచ్చుకా, ఎట్టకేలకు నువ్వు ఈజిప్ట్ వెళ్తున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది." రాకుమారుడు అన్నాడు.

"నువ్వు ఇక్కడ చాలాకాలం ఉండి పోయావు నావల్ల. నువ్వు నా పెదవుల్ని ముద్దుపెట్టుకోవాలి. మరి నిన్ను నేను ప్రేమిస్తున్నా కదూ."

"ఈజిప్ట్ కాదు నేను వెళ్తున్నది. మృత్యు గృహానికి." పిచ్చుక అంది.

"మృత్యువు నిద్రకు సోదరి. అంతేకదూ!"

అది ఆ రాకుమారుని పెదవుల్ని ముద్దు పెట్టుకుంది. అతడి పాదాలముందు చచ్చి పడిపోయింది.

ఆ క్షణంలో ఆ శిల అంతర్యంలో నుండి ఏదో ఒక విచిత్రమైన నాదం వినిపించింది, ఏదో ఫెళ్లున పగిలి విచ్చుకున్నట్లు. వాస్తవానికి ఆ విగ్రహం సీసంగుండె రెండుగా విచ్చుకు పోయింది. నిజానికి అతి భయానకంగా వున్న మంచు తుఫానే అది.

★

మర్నాడు ఉదయం ఆ పట్టణం మేయరు తతిమా సభ్యులు వెంటరాగా ఆ దారిన పోవడం సంభవించింది.

ఆ మేయరు ఆ విగ్రహాన్ని పరిశీలించి అన్నాడు:

"ఏమిటి. ఈ మహారాజు ఇంత మురికిగా వున్నాడు" ఎప్పుడూ మేయరు అభిప్రాయమే మా అభిప్రాయం అనే సభ్యులు అన్నారు:

"నిజంగా ఏమిటి ఇంత మురికిగా వున్నాడు."

"అతడు కరవాలం నుండి కెంపు రాలి పోయింది. అతని కళ్లు పోయాయి. ఇంక అతను బంగారు ప్రతిమ ఏ మాత్రమూ కాదు." మేయరు అంటున్నాడు.

"నిజానికి అతడు అడుక్కుతినేవాడికంటే కొద్దిగా నయం."

"అడుక్కుతినే వాడికంటే కొద్దిగా నయం"—తతిమ్మా సభ్యులు అన్నారు.

"అరె, అతడి కాళ్ళదగ్గర చచ్చినపక్షి!" మేయరు చెప్పుతున్నాడు "వాస్తవానికి మనం ఒక ఫర్మానా జారీచేయాలి ఇక్కడ పక్షులు చావడానికి వీలేదని" ఆ సలహాను వెంటనే గుమస్తా గుర్తు రాసుకున్నాడు.

అలాగ వాళ్లు ఆ రాకుమారుని విగ్రహాన్ని పడదోశారు.

"అతడు ఏమాత్రం అందంగా లేడు గనక ఇంకేమాత్రమూ అతడు ఉపయోగకారి కాడు." విశ్వవిద్యాలయంలోని శిల్పాచార్యుడు అన్నాడు.

అప్పుడు వాళ్లు ఆ విగ్రహాన్ని ఒక కొలిమిలో వేసి కరగదీశారు. ఇంక ఆ సీసాన్ని ఏం చెయ్యాలో నిర్ణయించడానికి ఆ పట్టణం మేయరు సభ్యుల్ని సమావేశపరిచాడు.

మేయరు అన్నాడు. "మనం మరో విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి. అయితే అది నా విగ్రహమే ననుకోండి."

"నాది, నాది" ప్రతి సభ్యుడూ అదే మాట అన్నాడు. వాళ్లు కీచులాడుకున్నారు. నిన్న మొన్నటిదాకా వాళ్ళను గురించి నేను విన్నదేమంటే వాళ్లు ఇంకా కీచులాడుకుంటూనే వున్నారని.

"చోద్యంగా వుందే!" ఆ కర్మాగారంలోని పనివాళ్ళమీది మేస్త్రి అన్నాడు. "ఈ పగిలిపోయిన సీసంగుండె ఎంతకూ కరగడం. దీన్ని మనం పారేయాల్సిందే."

వాళ్లు దాన్ని ఆ చనిపోయిన పిచ్చుక పడివున్నచోట ఆ ఎరువుదిబ్బ మీదనే పారేశారు.

"ఆ నగరంలో విలువైన రెండు వస్తువుల్ని తీసుకురా వెళ్ళి." భగవంతుడు తన దగ్గర ఒకానొక దేవదూతతో చెప్పాడు. దేవకన్య భగవంతుని దగరకి ఆ సీసంగుండెనూ ఆ చచ్చిపోయిన పిచ్చుకనూ తెచ్చియిచ్చింది.

"నువ్వు సరైనవి ఏరితెచ్చావు" భగవంతుడు అన్నాడు. "స్వర్గంలోని నా ఈ ఉద్యానవనంలో ఈ చిన్నారి పిచ్చుక నిరంతరం పాడుతూ ఉంటుంది. నా బంగారు నగరులో ఈ రాకుమారుడు నన్నెల్లప్పుడూ స్తుతించుతాడు."

★

